# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం.12/2018 తేది.14-08-2018

కామ్రేడ్,

## స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

తేది. 08-07-2018న 4వ సర్కిల్ కార్యవర్గ సమావేశములు పటాన్ చెరువు, (సంగారెడ్డి జిల్లా) పట్టణములో నిర్వహించబడినవి. ఈ సమావేశము దిగ్విజయంగా జరుపటానికి సహకరించిన కా॥ యం. పరశురాములు జిల్లా కార్యదర్శి, కా॥ నరసింహారెడ్డి సర్కిల్ సహాయక కార్యదర్శి, బ్రాంచి కార్యదర్శి మరియు బ్రాంచి, జిల్లా కార్యకర్తలకు కృతజ్ఞతలు. ఈ సమావేశానికి కా॥ కె. రాజరత్నం, కా॥ ఎన్.కె. జైన్, కా॥ పంచాక్షరి, కా॥ నూర్ మహమ్మద్ మరియు కా॥ కె. బుచ్చిరెడ్డి గార్లు అధ్యక్ష వర్గముగా వ్యవహరించి సభను సజావుగా జరిపిన వీరికి కృతజ్ఞతలు. 8 మంది జిల్లా కార్యదర్శులు మరియు అన్ని జిల్లాల నుండి సభ్యులు (సుమారు 200) హాజరైనారు. కా॥ చందేశ్వర్‌సింగ్ ప్రధాన కార్యదర్శిగారు ముఖ్య అతిధిగా వచ్చారు. మొదట పటాన్ చెరువు టెలిఫోన్ భవనము వద్ద జాతీయ జెండాను కా॥ బాలరాజు జిల్లా అధ్యక్షులు ఎగురవేయగా, ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను కా॥ చందేశ్వర్ సింగ్ గారు ఆవిష్కరించినారు. సంగారెడ్డి జిల్లా కార్యదర్శి మరియు బ్రాంచి కార్యకర్తలు జెండా వందనము జరిగే ప్రదేశమును ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాలతో అలంకరించి, అందరి మన్ననలను పొందారు. వారికి మరొకసారి ధన్యవాదములు. సమావేశము ముదిరాజ్ భవనములో జరిగింది. కా॥యం. పరశురాములు గారు అతిథులను వేదిక మీదికి ఆహ్వానించి, జిల్లా కార్యదర్శులు, సర్కిల్ కార్యవర్గ సభ్యులు మరియు అతిధులను ఖండువా, శాలువ మరియు మెమోంటోలతో సత్కరించినారు. హాజరు కాని వారికి కూడా వారి వారి జిల్లా ప్రతినిధులతో పంపించుట గుర్తించదగినది. సమావేశాలు ప్రధాన కార్యదర్శి ప్రసంగముతో మొదలు పెట్టుట జరిగింది. ఆ తదుపరి సర్కిల్ కార్యదర్శి వరంగల్ సమావేశముల తరువాత జరిగిన పరిణామాల గూర్చి తెలియచేసి, జిల్లాలలోనున్న నిర్మాణ సమస్యలపై తెలియజేశారు. జిల్లా కార్యదర్శులు, సర్కిల్ కార్యవర్గ సభ్యులు జిల్లాలలోని సమస్యలపై వివరించారు. కా॥ వి.కె. ముత్తు ఆలిండియా ఆహ్వానితుడు మరియు హైదాబాద్ జిల్లా కార్యదర్శిగారు జిల్లా నిర్మాణ పరిస్థితులపై వివరించారు. ఈ సమావేశాలకు జిల్లా జనరల్ మేనేజర్ శ్రీ సీతారామ రాజు గారు, హాజరై బి.ఎస్.ఎన్.ఎల్. బాగోగుల గూర్చి సందేశమిచ్చారు. వారిని ఆహ్వాన సంఘము వారు సత్కరించారు. అదే విధంగా శ్రీ రమణారావు జె.ఎ.ఒ. మరియు శ్రీ రాధాకృష్ణ ఎ.ఒ. గార్లను కూడా సత్కరించారు. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 2019లో జరుగు యూనియన్ ఎన్నికలు ముఖ్యమైనవిగా గుర్తించాలని తెలియజేశారు. గుర్తింపును భలోపేతము చేయుటకు అందరు సహకరించాలని కోరినారు. 3వ వేజ్ రివిజన్ పై పరిస్థితి, పరీక్షలు (టి.టి, జె.ఇ.,జె.టి.ఒ., జె.ఎ.ఒ.)లు గూర్చి మరియు మెడిల్ సమస్యపై వివరంగా చెప్పారు. సర్కిల్ కార్యదర్శి మాట్లాడుతూ బదిలీల సమస్యలపై జిల్లా కార్యదర్శులు సమర్థవంతంగా పూర్తి చేశారని కానీ, వరంగల్ జిల్లా పి.జి.ఎం. గారి మొండి వైఖరి మరియు పక్షపాత దోరణి వల్ల బదిలీలలో గత సంవత్సరము లాగా సమస్య తెచ్చి పెట్టారు. దానిని సర్కిల్ అధికారుల దృష్టికి తెచ్చామని, వారు చెప్పినా పెడచెవిన పెడుతున్న పి.జి.ఎం. గారి వైఖరిని తీవ్రంగా ఖండించారు. జిల్లా సర్కిల్ కార్యవర్గ సభ్యులు లేవనెత్తిన సమస్యలపై వివరణ ఇవ్వటము జరిగింది. కా॥ నరసింహారెడ్డి ఎ.సి.ఎస్. గారి వందన సమర్పణతో సమావేశాలు ముగిసినవి.

2. తేది. 09-07-2018 న మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి కా॥ పి. ఆంజనేయులు గారు జి.ఎం. ఆఫీస్ ఆవరణలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కా॥ రాజరత్నం గారు అధ్యక్షత వహించారు. జిల్లా నలుమూలల నుండి 100కు పైగా సభ్యులు హాజరైనారు. ప్రధాన కార్యదర్శి, సర్కిల్ కార్యదర్శి, కా॥ ఎన్.కె. జైన్ సర్కిల్ ఉపాధ్యక్షులు కా॥ పరుశురాములు జిల్లా కార్యదర్శి సంగారెడ్డి, కా॥ ఎన్. వెంకటేశ్వర్లు ఎ.సి.ఎస్., కా॥ నరసింహారెడ్డి ఎ.సి.ఎస్. గార్లు హాజరైనారు. కా॥ పి. వంజనేయులు గారు అతిథులను శాలువలతో సత్కరించినారు. ఈ సమావేశానికి శ్రీ సిద్దప్ప డి.జి.ఎం. గారు కూడా హాజరై సందేశానిచ్చారు. జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో సమస్యలు అందరి సహకారంతో పరిష్కరించుకుంటున్నామని తెలియజేశారు.

కా॥ చందేశ్వర్ సింగ్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బి.ఎస్.ఎన్.ఎల్. / డాట్‌లలోని పెన్షన్ విధానము 3వ పి.ఆర్.సి, మెడికల్ పాలసీపై వివరిస్తూ, మహబూబ్‌నగర్ జిల్లా అన్ని ఎన్నికలలో ముందుగా యున్నదని దానికి సహకరిస్తున్నా అందరికీ కృతజ్ఞతలు చెప్పారు. సర్కిల్ కార్యదర్శి మాట్లాడుతూ జిల్లా పనితీరు ఆదర్శంగా యున్నదని, ఎక్కువ ఓట్లు తెచ్చి సర్కిల్, ఆల్ ఇండియాలకు చేయూత నివ్వాలని విజ్ఞప్తి చేశారు. అతిథుల ప్రసంగాలు తర్వాత కా॥ పి. ఆంజనేయులు గారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

3. తేది. 10-07-2018న హైదరాబాద్ జిల్లా 12వ కార్యవర్గ సమావేశము ఆస్మాన్ మహల్‌లో జరిగింది. దీనికి కా॥ విఠల్ గారు అధ్యక్షత వహించారు. కా॥ వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి హైదరాబాద్ జిల్లా నిర్మాణ మరియు సభ్యుల సమస్యలపై వివరణ ఇచ్చారు. మధ్యాహ్నం 3.00 గం॥లకు అదే ప్రాంగణములో బహిరంగ సమావేశము జరిగింది. 200 మందికి పైగా సభ్యులు హాజరైనారు. కా॥ యం. పరశురాములు జిల్లా కార్యదర్శి సంగారెడ్డి, కా॥ ఐ. సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి, సర్కిల్ ఆఫీస్, కా॥ రమణ, జిల్లా కార్యదర్శి కర్నూలు, కా॥ టి. కోటేశ్వర్‌రెడ్డి, కా॥ ఆచారి గార్లు మరియు తెలంగాణ, ఆంధ్ర సర్కిల్ కార్యదర్శులు కూడా హాజరైనారు. కా॥ చందేశ్వర్ సింగ్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ, ఆంధ్ర సర్కిల్ కార్యదర్శులు ముఖ్య అధితులుగా ఉన్నారు. కా॥ వి.కె. ముత్తు గారు అతిథులందరినీ శాలువ మరియు మెమొంటోలతో సత్కరించారు. కా॥ సింగ్ గారు తమ ప్రసంగములో ముఖ్యంగా 3వ పి.ఆర్.సి. గూర్చి తెలియజేశారు. అదే విధంగా పెన్షన్ పరిస్థితి, మెడికల్ పాలసీ, పరీక్షలు, క్యాడర్ల పేరు మార్పు గూర్చి కూడా తెలియజేశారు. ఎన్.ఎఫ్.టి.ఇకి రెండవ సారి గుర్తింపు వచ్చిన తర్వాత 78.2% ఐ.డి.ఎ, పి.ఎల్.ఐ., జె.టి.ఒ, జె.ఇ, టి.టి. పరీక్షలు జరిపించడానికి చేసిన కృషిపై వివరణ ఇచ్చారు. సీనియర్ అకౌంటెంట్లకు గ్రూప్ "బి" స్టేటస్‌పై ఆల్ ఇండియా తీవ్రంగా కృషి చేస్తుందని చెప్పారు. కా॥ సి. సింగ్ గారు, కా॥ రాంబాబు సీనియర్ కామ్రేడ్ యొక్క సేవలు గుర్తించి కేంద్ర యూనియన్ నుండి రూ. 5000/-లు విరాళంగా ఇచ్చి శాలువతో సత్కరించారు. సర్కిల్ కార్యదర్శి గారు కారుణ్య నియామకాలు, టి.ఒ.ఎ. నుండి సీనియర్ టి.ఒ.ఎ పరీక్ష మరియు నిర్మాణ సమస్యలపై ప్రసంగించారు. కా॥ చంద్రశేఖర్ రావు గారు మాట్లాడుతూ ఎన్.ఎఫ్.టి.ఇ.ని పటిష్టంగా ఉంచడానికి అందరు కలిసి పని చేయాలని సూచించారు. కా॥ వి.కె. ముత్తు గారి వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

4. కా॥ చందేశ్వర్ సింగ్ జి.ఎస్. గారు జులై 8, 9, 10 తేదీలలో తెలంగాణలోని 3 జిల్లాలు పర్యటించినందుకు వారికి కృతజ్ఞతలు. కా॥ యం. పరశురాములు,జిల్లా కార్యదర్శి, కా॥ పి. ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి, వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి మరియు సర్కిల్ కార్యవర్గ సభ్యులు సహకరించినందుకు వారికి ధన్యవాదములు, కా॥ ఇస్మాయిల్ గోరి, బి.ఎస్. మరియు కా॥ ఎన్. వెంకటేశ్వర్లు ఎ.సి.ఎస్.లు రవాణా విషయంలో సహకరించినారు. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

5. 50% డిపార్టుమెంటల్ కోటాలో జె.ఇ. (టి.టి.ఎ) పరీక్ష పెట్టాలని ఎస్టాబ్లిష్‌మెంట్ బ్రాంచ్ వారు రిక్రూట్‌మెంట్ వారికి తెలియజేశారు. కావున రాష్ట్రాలలోని ఖాళీలు తెలువగానే పరీక్ష నిర్వహించబడును గుర్తించాలి. ఈ మధ్యలో తేది. 28-1-2018న జరిగిన పరీక్ష కఠినంగా యున్నవని, జవాబులు తప్పులుగా యున్నవని కేంద్ర యూనియన్ డైరెక్టరు గారితో తేది. 24-06-2018న కలిసి వివరించగా ప్రకటించిన ఫలితాలు రివ్యూ చేస్తున్నారని తెలిసింది. ఎంత మంది అభ్యర్థులకు ప్రమోషన్లు పొందుతారో చూడాలి. ఏది ఏమైనా కొందరికి న్యాయం జరుగును.

6. లోకల్ /సర్కిల్ సమావేశాలు జరిగిన తరువాత మినిట్స్‌ను లీడర్, సెక్రటరీలకు చూపించాలని కార్పోరేట్ ఆఫీసు తెలియచేసింది. ఆర్డర్‌నెం. ఎఫ్. నెం. బి.ఎస్.ఎన్.ఎల్./1-1/ఎస్.ఆర్/2018 తేది. 23-07-2018

7. మహారాష్ట్ర సర్కిల్‌లో టవర్స్‌కు పేయింట్ వేయించాలని నిర్ణయించి ఒక్కొక్క టవరుకు రూ. 30,000/-ల చొప్పున ఖర్చుపెట్టాలని 30 కోట్ల కు టెండరును పిలిచారు. దాని వల్ల అనవసరమైన ఖర్చు అని సి.ఎం.డి. గారికి తెలియజేయగా దానిపై సి.ఎం.డి. గారు స్పందించి, దానిని ఆపు చేయించారు. దీని వల్ల బి.ఎస్.ఎన్.ఎల్.కు 30 కోట్ల ఖర్చు తగ్గింది.

8. 12వ వెల్ఫేర్ బోర్డు మీటింగ్ తేది. 02-08-201న ఢిల్లీలో జరిగింది. దానిలో ముఖ్యంగా డెత్ రిలీఫ్‌ను రూ. 15000/-ల నుండి రూ. 20,000/-లుగా ఇవ్వడానికి ఒప్పుకున్నారు. (2)ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్లకు ఇచ్చే వార్షిక గ్రాంట్‌ను రూ. 15000/-ల

నుండి రూ. 25,000/-లు, రూ. 20,000/-లు, 15,000/-లుగా ఇవ్వలటానికి (సంఖ్యను బట్టి ) నిర్ణయించారు. (3) రిటైర్‌మెంట్ సమయంలో ఇచ్చే శాలువ ఖరీదు రూ. 750/-లుగా, మెమోంటోకు రూ. 400/-లుగా ఇవ్వాలని నిర్ణయించారు. మిగతావి స్కాలర్‌షిప్‌లు, ఇన్‌సెంటీవ్‌లపై సెంచుటకు ఒప్పుకోలేదని తెలిసింది. పై నిర్ణయాలపై ఆర్డరులు వచ్చిన తరువాతనే అమలు జరుగుతావి.

9. యూనియన్ సబ్‌స్క్రిప్షన్ ఎన్.ఎఫ్.టి.ఇ. సభ్యుల నుండి రూ. 44/-లు జూలై 2018 నుండి రికవరీ చేయాలి. నిజామాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్లగొండ, జిల్లాలలో మాత్రమే అమలు చేశారు. కావున మిగతా జిల్లా కార్యదర్శులు దీనిపై చర్య తీసుకోవాలని విజ్ఞప్తి.

10. వరంగల్ జిల్లాలో బదిలీల విషయంలో రోజు రోజుకు సమస్య జటిలంగా మారుతోంది. సర్కిల్ ఆఫీస్ ఉత్తర్వులు ఇచ్చినా ఆ జిల్లా పి.జి.ఎం. గారు మొండిగా ప్రవర్తిస్తున్నారు. మరియు ఎన్.ఎఫ్.టి.ఇ. సభ్యులను మనస్థాపానికి గురి చేస్తున్నారు. కావున జిల్లా కార్యదర్శి తేది. 14-08-2018న ఆందోళన కార్యక్రమము గూర్చి పి.జి.ఎం. వరంగల్ గారికి నోటీసు ఇవ్వడం జరిగింది. కావున జిల్లా కార్యదర్శులందరు వారి ఆందోళనా కార్యక్రమానికి మద్ధతు తెలియ చేయాలని విజ్ఞప్తి.

11. కారుణ్య నియామకాలలో వివాహం జరిగిన కుమారుడు కూడా అర్హుడు. ఆర్డర్ నెం,.. 273-18/2013/సి.జి.ఎ/ ఎస్టాబ్లిష్‌మెంట్ -4, తేది. 31-07-2018.

12. కా॥ కె. ముత్తు హైదరాబాద్ జిల్లా కార్యదర్శి సర్కిల్ యూనియన్‌కు రూ. 5000/-లు విరాలంగా ఇచ్చారు. కా॥ ఎస్. జ్ఞాన్ చంద్ ఒ.ఎస్., కామారెడ్డి గారు తన పదవి విరమణ సందర్భముగా రూ. 3000/-లు సర్కిల్ యూనియన్‌కు విరాళంగా ఇచ్చారు. వారికి ధన్యవాదములు.

13. 12-08-2018న ఎ.ఐ.టి.యు.సి. ఆధ్వర్యములో పి.ఎస్.యు.ల పరిస్థితిపై హైదరాబాద్‌లో కన్వెన్షన్ జరిగింది. దేశంలోని 11 పబ్లిక్ సెక్టార్ యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఎన్.ఎఫ్.టి.ఇ. నుండి కా॥ చందేశ్వర్ సింగ్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ / ఆంధ్ర / కర్నాటక స॥ కార్యదర్శులు, కా॥ కామరాజ్ సెక్రటరీ మరియు కా॥ వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి, కా॥ కృష్ణారెడ్డి ఎ.సి.ఎస్. గార్లు కూడా హాజరైనారు. పి.ఎస్.యు.ల మనుగడను కాపాడాల్సిన ప్రభుత్వం, వాటినన్నింటిని మూసివేయాలనే విధానాన్ని ఖండించారు.

14. <u>3వ వేజ్ రివిజన్‌పై పరిస్థితి :</u>

బి.ఎస్.ఎన్.ఎల్.లోని ఎ.యు.ఎ.బి. ఇచ్చిన పిలుపు మేరకు 3వ పి.ఆర్.సి. సాధించుటకై తేది. 11-7-2018 న ప్రదర్శనలు మరియు తేది. 24-07-2018 నుండి తేది. 26-07-2018 వరకు అన్ని స్థాయిలలో నిరాహార దీక్షలు చేపట్టుట జరిగింది. అందులో పాల్గొన్న వారందరికీ విప్లవాభివందనములు. ఎ.యు.ఎ.బి. నాయకులు తేది. 01-08-2018న కమ్యూనికేషన్ల మంత్రి గారిని పార్లమెంటులో కలిసి తేది. 24-02-2018న వారిచ్చిన హామీల గూర్చి మెమోరాండం ఇవ్వటము జరిగింది. దానిని డి.ఒ.టి. సెక్రటరీతో చర్చించి పరిష్కరిస్తామని చెప్పారు. ఎన్.ఎఫ్.టి.ఇ. & బి.ఎస్.ఎన్.ఎల్. ఇ.యు.లు సంయుక్తంగా 3వ వేజ్ రివైజ్‌పై ఒక నోట్‌ను చైర్మన్ వేజ్ రివ్యూ కమిటీకి తేది. 08-08-2018న ఇచ్చారు. దానిపై మొదటి సమావేశం తేది. 09-08-2018న జరిగింది. దానిలో ముఖ్యంగా మేనేజ్‌మెంట్ ఇచ్చిన "వేజ్ స్ట్రక్చర్"కు బదులుగా "వేజ్ రివైజ్"గా మార్చాలని సూచించగా, మార్చటానికి ఒప్పుకున్నారు. మినిమమ్ మరియు మాగ్జిమమ్ స్కేళ్ళపై సూత్ర ప్రాయంగా చర్చ జరిగింది. యూనియన్లు ఇచ్చిన నోట్‌పై ముగ్గురు డి.జి.ఎం.లతో కమిటీ వేసినారు. తదుపరి సమావేశము తేది. 27-08-2018న జరుగును.

ఉద్యమాభివందనములతో...

(ఎ.రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.